
# ఎటో వెళ్ళిపోయింది మనసు



ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక, న్యూజెర్సీ కళాసమితి సంయుక్తంగా నిర్వహించిన '97 కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

— ఇ.టి రామారావు

"రాక్షసీ!"

శ్రీకాంత్ క్రింది పెదవిని నా రెండు పెదవుల మధ్య బిగించి పట్టుకొని మునిపళ్లతో కసిగా కొరికిన మరుక్షణం అతనన్న మాట అది!

ఈ రియాక్షన్ మాట ద్వారా అయితే, చేతల ద్వారా యింకో విధంగా అతని రియాక్షన్‌ని నా మేనిపై చూపించాడు.

"బాధగా వుందా శ్రీ?" అడిగాను నవ్వుతూ.

"మధురమైన బాధ అని రచయితలు వర్ణిస్తుంటారే అలాంటి బాధ యిది. అయినా ఏమైంది యివాళ నీకు?" పెదవులు రుద్దుకుంటూ నన్ను అడిగాడు శ్రీకాంత్!

"నీకేమైందో నాకూ అదే అయింది. లేకపోతే ఏమిటోయ్! ఇందాకటి నుంచీ గమనిస్తూనే వున్నాను. పోనీలే పాపం అనుకుంటే పెదవులు దొరికాయి గదా అదే పనిగా వదలకుండా వాటి అంతు చూడటమేనా?" అన్నాను చిరుకోపాన్ని

## మహనీయుల ముచ్చట్లు

మహా మహుడు, విఖ్యాత శాస్త్రవేత్త ఎడిసన్ ఒకనాడు లేబరేటరీలో తన కార్యక్రమాలను పూర్తి చేసుకొని ఇంటికి వచ్చాడు. అప్పడు ఆయనతో భార్య " మీరు చాలా కాలం నుంచి కాస్త కూడా విశ్రాంతి కూడా లేకుండా పని చేస్తూ, బాగా అలసిపోయారు. మీకు విశ్రాంతి చాలా అవసరం, దయ చేసి మీరు ఎటైనా వెళ్ళి కొద్ది రోజులు గడిపి రండి"అంది.

అయితే నన్నెక్కడికి వెళ్ళమంటావు? ఎడిసన్ అడిగాడు.

ఏ ప్రదేశంలో అయితే మీకు హాయిగా వుంటుందో ఆ ప్రదేశానికి వెళ్ళండి" అందామె.

"అయితే సరే! రేపొద్దుటే వెడతాను" అన్నాడు ఎడిసన్.ఆ మర్నాడు ఆయన తరిగి తన లేబరేటరీలోకి వెళ్ళి ' పరిశోధనల్లో లీనమయ్యాడు. అది చూసిన ఆయన భార్య 'విశ్రాంతి తీసుకోవడానికి ఎక్కడికైనా వెడతానన్నారు కదా? మళ్ళీ లేబొరేటరీకి వచ్చారేమిటి? అని ప్రశ్నించింది. "ఇదిగో చూడూ! నాకీకు హాయిగా వుండే చోటు, విశ్రాంతినిచ్చే చోటు లేబరేటరీయే! అందుకే ఇక్కడికే వచ్చేశాను" అన్నాడు ఎడిసన్ అది విన్న ఆమె తెల్లబోయింది.

ఒక రోజున బెర్నార్డ్‌షా ఆయన భార్య కులాసాగా కబుర్లు చెప్పకుంటున్నారు.

"సాధారణంగా ప్రతి మనిషి రోజుకు ముప్పయ్ వేల మాటలు మాట్లాడతాడట!అన్నది ఆయన భార్య.

"నిజమే డియర్! అయితే ఈ విషయం నీకు వర్తించదు! నువ్వు రోజూ అంతకు రెట్టింపు మాటలు మాట్లాడతావు' ' అన్నాడు షా నవ్వుతూ.

—కొడిమెల

ప్రదర్శిస్తూ.

శ్రీకాంత్ నా ముఖాన్ని దగ్గరగా తీసుకొని, నా అధరాలను చూపుడు వేలుతో స్పృశిస్తూ "సారీ డియర్! ఇవి నీ అధరాలనే సంగతే మర్చిపోయాను. కలకత్తా రసగుల్లాలో, బందరు లడ్డూలో, కోనసీమ పూతరేకులో అని పించడంతో ఎంతకీ వదలబుద్ధి కాలేదు." అన్నాడు.

"చాల్లే బడాయి! నీ మాటలు ఎవరైనా వింటే నేను షుగర్ పేషంటునేమో అని అనుమానపడే ప్రమాదముంది. " అన్నాను.

శ్రీకాంత్ కొంటెగా నవ్వుతూ, "మనల్ని ఎవరూ చూడకూడదనీ, మన మాటలు ఎవరూ వినకూడదనే కదా యీ బీచ్‌లో యింతదూరంగా తీసుకొచ్చింది నిన్ను." అన్నాడు.

"మీ దూరాలోచన, దురాలోచన రెండూ నాకు అర్థమయ్యాయిగానీ యిక లేవండి. చాలా ప్రొద్దుపోయింది. బీచ్‌లో జనం కూడా పల్చబడుతున్నారు." అన్నాను లేవడానికి తయారవుతూ.

శ్రీకాంత్ నా చెయ్యి పట్టుకొని ఆపి, "మరీ అంత భయం దేనికి? తోడుగా నేనున్నాను గదా!" అన్నాడు.

నేను ఫకాలున నవ్వి. "నువ్వున్నావనే నా భయమంతా!" అన్నాను.

నా మాటలకు శ్రీకాంత్ చిన్నబుచ్చుకున్నాడు.

"అవున్లే! నీ మీద, నా ప్రేమ మీద నీకు బొత్తిగా నమ్మకం లేదు." అన్నాడు అలుక ప్రదర్శిస్తూ.

నేను శ్రీకాంత్ మెడ చుట్టూ చేతులు వేసి అతని గుండెలపై తలపెట్టాను.

"చూడు శ్రీ! ఇంకెప్పుడూ యిలా మాట్లాడకు. నిన్ను నేను నమ్మని నాడు నా మీద నాకే నమ్మకం లేనట్లే! నా గుండెల నిండా నీ పట్ల ప్రేమ, నమ్మకం కొండంతలుగా వున్నాయన్న సంగతి నీకు వేరే చెప్పాలా? కాకుంటే పెళ్లికి ముందే మనం ఎక్కడ తప్పు చేస్తామోనని నా భయం. ఇలాంటి ఏకాంతాలు, నీ మాటలు చేష్టలు నన్ను నేను మర్చిపోయేలా చేస్తున్నాయి. అదే నా భయం. అంతే తప్ప నీ మీద నమ్మకం లేక మాత్రం కాదు." అన్నాను.

నా మాటలతో శ్రీకాంత్ కోపం మంచులా కరిగిపోయింది. తన వ్రేళ్ళతో నా ముంగురులను సవరిస్తూ, "ఎలాగూ త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాంగదా! మన ప్రేమకు మీ వాళ్లు, మా వాళ్లు గ్రీన్ సిగ్నల్ యిచ్చారు. అలాంటప్పుడు నువ్వనుకునే ఆ తప్పు మనిద్దరి మధ్య జరిగితే మాత్రం ఏమిటట?" అన్నాడు.

తలపైకెత్తి శ్రీకాంత్ ముఖంలోకి చూశాను. అతని కళ్లు కొంటెగా నవ్వుతూ వుండటం ఆ మసక చీకట్లో నా కన్నులకు కనిపించింది."

"వద్దు శ్రీ! మన తొలి కలయిక యిలా భయం భయంగా, దొంగచాటుగా జరగడం నాకెంత మాత్రం యిష్టం లేదు. నువ్వు కట్టిన మంగళ సూత్రం నా మెడలో వ్రేలాడుతుండగా, నీ చేయి పట్టుకొని అగ్ని సాక్షిగా ఏడడుగులు నడవాలి. అందంగా అలంకరించిన శోభనం గదిలో పట్టు బట్టలతో నువ్వు నా కోసం ఎదురు చూపులు చూస్తూ వుండాలి. ముత్తయిదువుల సరసోక్తులతో పరవశించిన మనసుతో, చేతిలో పాల గ్లాసుతో, సిగ్గుతో తడబడే అడుగులతో నేను నీ చెంతకు చేరాలి. మన మనసుల్లో గూడుకట్టుకున్న ప్రేమ, యిష్టం చేతల రూపంలో నిర్భయంగా బహిర్గతం కావాలి. సిగ్గు, భయము విడిచి, మరిచి మనం ఒకరిలో ఒకరం ఐక్యం కావాలి. ఆ కలయిక ఎంత మధురంగా వుంటుందో వూహించుకో!!" అన్నాను.

"అమ్మాయిగారికి చాలా ఆశలు వున్నట్లున్నాయే తొలి రేయి మీద. అయితే తొందరగా ముహూర్తాలు పెట్టించెయ్యమని పెద్ద వాళ్ళతో చెప్పాల్సిన సమయం వచ్చేసిందన్నమాట." అన్నాడు శ్రీకాంత్ నవ్వుతూ.

నేను సిగ్గుతో అతని గుండెల్లో తలదాచుకున్నాను.

● ● ●

ఈ సంఘటన జరిగి అయిదేళ్లయింది. అది యిప్పుడు నా మనసులో మెదలటం నాకు ఆశ్చర్యంగా వుంది. శ్రీకాంత్‌కు సంబంధించిన ప్రతి విషయం నా మనసులో అంత బలంగా ముద్రించుకుపోయిందంటే అతడిని నేను ఎంత గాఢంగా ప్రేమించానో అర్థం అవుతుంది.

శ్రీకాంత్ మంచి ప్రేమికుడు! అందులో సందేహం లేదు. అయితే అంత మంచి ప్రేమికుడు మంచి భర్త కాలేకపోయాడు. అదే నా అసంతృప్తి బాధ. ఈ అసంతృప్తి కారణంగానే అతని ప్రేమలో నేను పొందిన మధురానుభూతులు ఒక్కొక్కటీ నా మనసు పొరల్లో నుండి వెలుపలికి వస్తున్నాయనుకుంటాను.

ఆలోచనలను బలవంతాన అదిమిపట్టి తల ప్రక్కకు త్రిప్పి చూశాను. శ్రీకాంత్ ఆదమరిచి నిద్రపోతున్నాడు. నిద్రలోకూడా అతని ముఖం నిండా గాంభీర్యం!

కొన్ని గంటల క్రితం జరిగిన సంఘటన గుర్తుకు వచ్చి మనస్సు కలుక్కుమంది! ఆ రోజెందుకో నా మనసు ఉల్లాసంగా వుంది. పాత డైరీలు చదువుకోసాగాను. శ్రీకాంత్‌తో పరిచయం, ప్రేమ, పెళ్లి అన్నీ ఒక్కొక్కటే తేదీలవారిగా వివరంగా వ్రాసుకొని వున్నాను. అవన్నీ చదువుతూ వుంటే ఒక వింత అనుభూతితో మనసంతా పరవశించింది.

అందంగా అలంకరించుకొని శ్రీకాంత్ రాక కోసం ఎదురుచూస్తూ వున్నాను. చాలా పొద్దుపోయాక వచ్చాడు ఆఫీసు నుండి. మనిషెందుకో చిరాగ్గా వున్నాడు. ఈ మధ్య అతనిలో తరచూ యీ భావాన్ని గమనిస్తున్నాను నేను.

తన క్వాలిఫికేషన్‌కీ, అభిరుచికీ సరిపడని ఉద్యోగంలో యిమడలేక యీ సంఘర్షణ అని నాకు అర్థం అవుతుంది.

"స్నానం చేయండి!" అని పలికిన నన్ను పరీక్షగా చూశాడు. నా అలంకరణలో ప్రత్యేకత నాకు తెలుస్తూనే

వుంది. దాన్ని అతడు గుర్తించి ప్రశంసిస్తాడని నా ఆశ! ఒక స్త్రీగా చాలా సహజమైన కోరిక అది!

“రోజు రోజుకీ మరీ బజారు దానిలా తయారవుతున్నావు. ఏమిటీ వేషాలు! సంసార పక్షంగా వుండటం ఎప్పుడు నేర్చుకుంటావు?” అన్నాడు కరుగ్గా!

ఊహించని యీ దాడికి నేను నిర్ఘాంతపోయాను. భర్త కోసం అందంగా అలంకరించుకోవడం కూడా బజారుతనమా? ఎలా మారిపోయాడు శ్రీకాంత్!

నా అందాన్ని అమ్మక్షణం ప్రశంసిస్తూ అందమైన పలుకులతో నన్ను మురిపించి మరిపించచేసిన ఆ శ్రీకాంత్ యితడేనా? నా మనసు ఆవేదనతో తల్లడిల్లింది.

ఆ రాత్రి అతడు నన్ను దగ్గరకు తీసుకుంటుండగా అన్నాను.

“నా మనసేం బాగో లేదు. నన్ను వదలండి!” అన్నాను.

అయితే అతడు తన పట్టు వదల్లేదు. “ఇప్పుడు నీ మనసు ఎవడిక్కావాలోయ్! నీ శరీరం కావాలి!” అంటూ నన్ను ఆక్రమించుకోసాగాడు.

నేను ఆశ్చర్యపోయాను. శృంగారానికి మనసుతో పనిలేదా? శృంగారం అంటే వేడెక్కిన శరీరం చల్లారడమేనా? మనసు స్పందించనక్కరలేదా?

నా ఆలోచనలతో తనకు నిమిత్తం లేనట్లు తన వాంఛను తీర్చుకొని ప్రక్కకు తిరిగి పడుకుండిపోయాడు శ్రీకాంత్. మరో ఐదు నిమిషాల్లో అతను గాఢ నిద్రలోకి జారుకోవటం చూశాను.

మరీ యింత యాంత్రికత ఎలా చోటు చేసుకుంది శ్రీకాంత్‌లో!

నా ఆలోచనలు మా తొలి రాత్రి వైపుకి మళ్ళాయి!

● ● ●

“పాలు తీసుకోండి!”

గ్లాసు అతనికి అందిస్తూ మెల్లిగా అన్నాను.

శ్రీకాంత్ నన్ను దగ్గరకు లాక్కుంటూ, “యీ పాలగ్లాసు యిచ్చి పంపిన వాళ్లు నీతో ఏం చెప్పలేదా?” అని అడిగాను.

ఏమిటన్నట్లుగా చూశాను.

“ఏదైనా కష్టపడి శ్రమించిన తర్వాత యీ పాలు త్రాగాలి. ఇప్పుడే కదా నువ్వు గదిలోకి వచ్చావు? ఇంకా నేనేమీ కష్టపడందే!” అన్నాడు నవ్వుతూ.

అతని భావం అర్థం కాగానే నా బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి.

“ఛీ! పాడు మాటలు!” అన్నాను.

ఆ తర్వాత హఠాత్తుగా అడిగాడు.

“నువ్వు ఏ కంపెనీ లిప్‌స్టిక్ వాడతావోయ్! నీ పెదాలు యింత ఎర్రగా, తడితడిగా మెరుస్తూ వున్నాయి?”

నేనెప్పుడూ లిప్‌స్టిక్ వాడలేదు. అదే చెప్పాను అతనితో!

“నేను నమ్మనుగాక నమ్మను. ఏదీ చూడనీ!” అంటూ హఠాత్తుగా తన పెదవులతో నా పెదవులను బంధించాడు.

నేను ఉక్కిరిబిక్కిరి అయ్యాను. అతని ముద్దు నాకు కొత్త కాకపోయినా ఆనాడు శరీరం నిండా ఏదో తెలియని పరవశం!

“నిజమే సుమా ! ఏ లిప్‌స్టిక్ అంటని పెదాలు నీవి. అందుకే యింత తియ్యగా వున్నాయి.” అన్నాడు నన్ను కౌగిట్లోకి తీసుకుంటూ. “ఇప్పుడు నువ్వు ఎలా వున్నావో తెలుసా?” అన్నాడు.

నేను బదులివ్వలేదు. జవాబు అతనే చెప్తాడని నాకు తెలుసు.

“ఒక రచయిత వ్రాయగా చదివాను. కథానాయికను వర్ణిస్తూ “పుట్టడమే పూలబుట్టలో పుట్టినట్లుగా వుంది” అన్నాడు. అచ్చు అలాగే వున్నావు నువ్వు. నిజం సుమా!” అంటూ నా మెడవంపుల్లో ముఖం చేర్చాడు.

తలపైకెత్తి “నువ్వు సబ్బుతో స్నానం చేస్తావా లేక రోజాపూలపొడితో స్నానం చేస్తావా? నీ వంటి నుండి రోజా పూలవాసన వస్తున్నది.” అంటూ నా వాళ్లంతా ముద్దుల వర్షం కురిపించసాగాడు.

అతని మాటలు, చేష్టలు నన్ను తమకంలో ముంచెత్తుతున్నాయి.

“నీ వంటి రంగు ఎలా వుందో చెప్పనా? చేమంతి పూలను చందనంతో రంగరించి తేనెతో కలిపి నూరితే ఎలాంటి రంగు వస్తుందో ఆ విధంగా వుంది.” అన్నాడు. మళ్ళీ తనే అన్నాడు. “బ్రహ్మదేవుడు చాలా ప్రత్యేక శ్రద్ధతో నిన్ను సృష్టించాడోయ్! వరూధిని, శకుంతల లాంటి కావ్య నాయికలు నీ ముందు బలాదూర్!”

అతన్ని గాఢంగా హత్తుకుపోయాను.

ఆ తర్వాత అతను మాటలు మానేశాడు.

● ● ●

అవన్నీ గుర్తుకు తెచ్చుకుంటుంటే నాలో అసంతృప్తి రోజురోజుకీ పెరిగిపోసాగింది. ఎందుకు యిలాంటి మార్పు చోటు చేసుకుంది నా జీవితంలో? జీవితాన్ని నిత్య నూతనంగా వుంచుకోవడం ఒక కళ! ఆ కళ శ్రీకాంత్‌లో లోపించిందా? పెళ్లయిన ఐదేళ్లకే దాంపత్యంలో శృంగార రస ప్రాధాన్యత కుదించుకుపోయి యాంత్రికత చోటు చేసుకుందా? మానసిక వత్తిళ్లు, బాధ్యతల బరువు, జీవితంతో పోరాటం యివన్నీ కలిపి మనిషిలోని శృంగార భావనలకి సమాధి కడతాయా?

అన్ని పనులలాగే శృంగారం కూడ యాంత్రికం అయితీరుతుందా?

దంపతులందరిలో యిది అనివార్య పరిణామమా?

నా మనసు నిండా ప్రశ్నలు!

శృంగారం అంటే రెండు దేహాల పెనవేతకాదు. రెండు మనసుల పులకింత! పరవశం!

మనసులేని శృంగారం మనోరంజకం కాదు, కానేరదు!

మనసు ఎటో వెళ్లిపోతే తనువుల కలయిక తృప్తిని మిగల్చలేదు.

ఈ నిజం నా శ్రీకాంత్‌కి తెలియాలి! ఒక భార్యగా తెలియజెప్పాల్సిన బాధ్యత నా మీద వుంది.

నా జీవన నందనవనంలో నవ పరిమళాల పారిజాతాలు విరబూయాలని కోరుకోవడం అసహజం కాదు. అత్యాశ కాదు.

మనసుని ఎటో వెళ్లిపోనీకుండా పట్టుకోగలగడమే ముఖ్యం!

అందుకే నా ప్రయత్నం!

శ్రీకాంత్‌ని మార్చుకోగలనన్న నమ్మకం నాకుంది!

---

## మహనీయుల ముచ్చట్లు

అమెరికా అధ్యక్షుడు జార్జి వాషింగ్టన్ తన సెక్రటరీ అనేకసార్లు ఆఫీసుకు ఆలస్యంగా రావడం గమనించాడు. ఆయన చూసీ, చూడనట్టు పూరుకున్నాడు. సుమారు ఒక నెల రోజులపాటు సెక్రటరీ ఇదే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ వుండడంతో ఆయనకు సహనం నశించింది.“ నెల రోజులుగా గమనిస్తున్నాను, నీవు ప్రతిరోజూ ఆఫీసుకు ఆలస్యంగా వస్తున్నావు ఎందుకు? అని అడిగారు.“ నా వాచీ రిపేరులో వున్నది, అందువల్ల ఆఫీసుకు సకాలంలో రాలేకపోతున్నాను”అని వినయంగా చెప్పాడు సెక్రటరీ.

“అలాగా! అయితే మనమొక పని చేద్దాం! నువ్వు ఆ వాచీని వదిలేసి కొత్తవాచీనయినా కొనుక్కో! లేకపోతే నేనొక కొత్త సెక్రటరీని తెచ్చుకుంటాను” అన్నాడు వాషింగ్టన్. సెక్రటరీ మీద ఆ మంత్రం బాగా పనిచేసింది. దటీజ్ వాషింగ్టన్.

ఒక చలి రాత్రి నెహ్రూజీ తన పర్సనల్ అసిస్టెంట్‌కు చాలా సేపు కొన్ని ముఖ్య విషయాలను చకచకా చెప్పారు. అసిస్టెంట్ వాటిని వేగిరం కాగితంపై వ్రాశాడు. చివరికి నెహ్రూజీ నిద్రించడానికి తన గదిలోకి వెళ్ళారు. ఆఫీసు టేబుల్‌పై తాను మరచిపోయిన తాళం చేతుల కోసం కొద్ది సేపటిలోనే ఆయన తిరిగి ఆ గదిలోకి వచ్చారు. ఆ సమయంలో తన అసిస్టెంట్ సోఫాలో గాఢ నిద్రలో వుండడాన్ని నెహ్రూజీ చూశారు. వెంటనే లోపలికి వెళ్ళి ఒక రగ్గుని తీసుకొచ్చి అసిస్టెంట్‌పై కప్పి, గదిలో వెలుగుతున్న లైట్‌ను ఆర్పి నిశ్శబ్దంగా అక్కడినుంచి నిష్క్రమించారు. ఉదయం నిద్ర లేచిన అసిస్టెంటు తనపై ఒక రగ్గు కప్పి వుండడం చూసి ఆశ్చర్యపోయాడు. తనకు ఆ రగ్గు ఎవరు కప్పి వుంటారో గ్రహించి సిగ్గుపడ్డాడు. పండిట్‌జీ ఈ విషయాన్ని ఎన్నడూ అతని వద్ద ఎత్తలేదు. –కొడిమెల